జైగార్నిక్ ప్రభావం అంటే ఏమిటి?

(ఏప్రిల్ 29 తరువాయి)

- ఎ. డెజావు (మిథ్యా పరిచయ భావన)
- డెజావు అనేది ఒక ఫ్రెంచి భాషా పదం.
- డెజావు అనేది గుర్తింపులో ఒక భాగం.
- కొన్ని సందర్భాల్లో మనం ఇప్పుడు చూస్తున్న విషయాన్ని ఇంతకు ముందెప్పుడో చూసినట్లు భ్రమ కలుగుతుంది. దీన్నే డెజావు అంటారు.
- ఒక వ్యక్తిని కానీ, ఆ స్థలాన్ని కానీ, ఆ వస్తువును కానీ అంతకుముందు చూసి ఉండటం నిజం కాదు. కానీ చూసినట్లు భ్రమ కలుగుతుంది.
- ఈ డెజావుకు ముఖ్య కారణం ఇప్పుడు చూస్తున్న అంశానికి, గతంలో మన ధారణలో ఉన్న అంశానికి దగ్గరి పోలికలు ఉండటం.
- ఒక్కొక్కసారి స్మృతి విరూపణ వల్ల కూడా ఇలాంటి భ్రమ కలగవచ్చు.

జైగార్నిక్ ప్రభావం

- జైగార్నిక్ రష్యన్ మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞురాలు.
- ఈమె చేసిన ప్రయోగం వల్ల సగంలో ఆపిన పనులు పూర్తిగా నేర్చుకున్న పనుల కంటే బాగా గుర్తుంటాయని తెలిపింది. ఈ ప్రక్రియనే జైగార్నిక్ ప్రభావం అంటారు.

స్మృతి-రకాలు

- స్మృతి వివిధ రకాలుగా ఉంటుంది. కొంత మంది విషయాన్ని చూడగానే, వినగానే, చేయగానే ఇట్టే పట్టేస్తారు.
- కొంతమంది నేర్చుకున్న విషయాన్ని ఎక్కువ కాలం గుర్తుంచుకుంటే మరికొద్ది మంది వెంటనే మర్చిపోతారు.
- మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు స్మృతిలోని భేదాలను, స్వభావాన్ని బట్టి కింది రకాలుగా చెప్పారు. అవి..
  1. తక్షణ స్మృతి 2. స్వల్పకాల స్మృతి
  3. దీర్ఘకాల స్మృతి 4. బట్టీ స్మృతి
  5. తార్కిక స్మృతి 6. క్రియాత్మక స్మృతి
  7. నిష్క్రియాత్మక స్మృతి
  8. సంసర్గ స్మృతి 9. రెడిన్టిగ్రేటివ్ స్మృతి

స్మృతిని పెంపొందించే పద్ధతులు

- ప్రేరణ, అభిరుచి, తక్కువ భావోద్వేగం, అతి అభ్యసనం, పునఃస్మరణ, అవధానం, కొండ గుర్తులు, భావ సంసర్గాలు

నోట్: MILORAMA అనే పదాన్ని గుర్తుంచుకోగలిగితే స్మృతిని పెంచే పద్ధతులు అన్నీ గుర్తుకు తెచ్చుకోవచ్చు.

విస్మృతి

- విస్మృతి అంటే మరిచిపోవడం. విస్మృతి అనేది మనిషికి భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం, శాపం.
- మరవడం అనేది ప్రతి ఒక్కరిలో ఉంటుంది.
- మనస్సు అవసరమైన విషయాలను స్మృతి పథంలో ఉంచి అవసరం లేని విషయాలను అచేతనంలోకి పంపిస్తుంది. కాబట్టి జీవితం లోని అన్ని అనుభవాలు గుర్తుండవు.



టెట్ ప్రత్యేకం
సైకాలజీ

- సిగ్మండ్ ఫ్రాయిడ్ ప్రకారం ప్రస్తుతం నేర్చుకున్న అంశాలు చేతనంలో ఉంటాయి. చేతనంలో ఉన్న అంశాలు గుర్తుంటాయి.
- కొంతకాలం తర్వాత చేతనంలోని అవసరం లేని అంశాలు ఉపచేతనంలోకి వెళ్తాయి. ఇవి అతి కష్టం మీద గుర్తుకు తెచ్చుకుంటాం.
- అచేతనంలోకి వెళ్లిన అంశాలు అన్నింటినీ మరిచిపోతాం.
- కానీ దాని ప్రభావం జీవితాంతం వ్యక్తిపై కనబడుతుంది.

నిర్వచనాలు

- ఇంతకుముందు అభ్యసించిన విషయాలను పూర్తిగా/పాక్షికంగా గాని పునఃస్మరణ లేదా గుర్తుంచుకొనే సామర్థ్యాన్ని కోల్పోవడమే విస్మృతి- మన్
- ఇంతకుముందు నేర్చుకున్న అనుభవాలను ఏ సమయంలోనైనా ప్రదర్శించడానికి లేదా చేయడానికి ప్రయత్నించేటప్పుడు జ్ఞప్తికి తెచ్చుకోలేక పోవడమే విస్మృతి- డ్రైవర్.
- విస్మృతిపై పరిశోధనలు చేసినవారు- ఎబ్బింగ్ హాస్
- ఎబ్బింగ్ హాస్ అర్థరహిత అక్షరాలను ఉపయోగించి స్మృతి-విస్మృతి మీద అనేక ప్రయోగాలను చేశారు.
- ఈయన చేసిన ప్రయోగాల్లో ఎక్కువ ప్రయోగాలు తనపై తానే చేసున్నాడు.
- ఇతను చేసిన ధారణ, విస్మృతి ప్రయోగంలో నిమిషాలు, రోజుల్లో ఎంతెంత శాతం మరిచిపోతామో వివరించారు. (ఈ విస్మృతి శాతం కేవలం 'అర్థరహిత పదాలకే').

శివపల్లి
సైకాలజీ ఫ్యాకల్టీ
టీఎస్, ఏపీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్

స్మృతి పేరు	ముఖ్యాంశాలు	ఉదాహరణలు
1. సంవేదన స్మృతి/జ్ఞానేంద్రియ/తక్షణ స్మృతి నోట్: జ్ఞానేంద్రియ స్మృతి అన్ని జ్ఞానేంద్రియాల్లో ఉంటుంది. దీనిలో 'శ్రవణ' జ్ఞానేంద్రియ స్మృతిని 'ఎకోయిక్ మెమరీ', దృష్టి జ్ఞానేంద్రియ స్మృతిని 'ఐకానిక్ స్మృతి' అని అంటారు.	1-2 సెకన్‌లు మాత్రమే గుర్తులో ఉండే స్మృతి-తక్షణ స్మృతి/సంవేదన స్మృతి ఏదైనా విషయాన్ని గ్రహించిన వెంటనే గుర్తుకు తెచ్చుకోవడమే తక్షణ స్మృతి. ఈ స్మృతిలో ధారణ అతి స్వల్పంగా ఉంటుంది. దీనిలో 11 నుంచి 15 అంశాలు నిల్వ చేయబడతాయి.	బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తికి, రోడ్డు పక్కన ఉన్న రెండో హోర్డింగ్‌ను చూసేంతవరకే మొదట చూసిన హోర్డింగ్ గుర్తుండటం. కొత్త సెల్‌ఫోన్ నెంబర్ 1-2 సెకన్లు గుర్తుండటం కరెంట్ షాక్, ఇంజెక్షన్ నొప్పి, ఐస్ పట్టుకోవడం మొదలైనవి. టీవీలో స్క్రోలింగ్ నోట్స్ డిక్టేషన్
2. స్వల్పకాలిక స్మృతి/వ్యవహారిక/చేతన స్మృతి నోట్: ఈ స్మృతిలో ఎన్‌కోడింగ్ సామర్థ్యం తక్కువగా ఉంటుంది. 5 నుంచి 7 విషయాలనే ఎన్‌కోడింగ్ చేయగలదు. - స్వల్పకాలిక స్మృతి అనే భావనను విలియమ్ జేమ్స్ ప్రవేశపెట్టారు. - ఈ స్మృతిని పెంచడానికి 'మెయింటెనెన్స్ రిహార్సల్స్' వాడతారు.	నేర్చుకున్న విషయాలు తక్కువ కాలం (20-30 సెకన్లు) స్మృతిలో పెట్టుకోవడాన్ని స్వల్పకాలిక స్మృతి అంటారు. ఏదైనా ఒక విషయాన్ని రిహార్సల్ చేసుకోకుండా ఉంటే 30 సెకన్ల వరకు స్మృతిలో ఉంటుంది. తక్షణ స్మృతిలాగే ఇది తాత్కాలికమైనది. అవసరం తీరిపోగానే నేర్చుకున్న విషయాలను మర్చిపోవడం ఈ స్మృతిలో జరుగుతుంది.	సినిమా హాలులోకి ప్రవేశించి, సీటు నంబర్ చూసుకొని కూర్చున్న తర్వాత సీటు నంబర్ మర్చిపోవడం ఇతరుల ఫోన్ నంబర్లు, 10వ తరగతి హాల్ టికెట్ నంబర్, గణితం పరీక్షలో మొదటి ప్రశ్న మొదలైనవి కొంతకాలమే గుర్తుండటం. ప్రాధాన్యం తక్కువగా ఉన్న విషయాలు ఈ స్మృతిలో ఉంటాయి. మొబైల్‌లోని ఫోన్ నంబర్‌కు వచ్చే OTP నంబర్.
3. దీర్ఘకాలిక/శాశ్వత స్మృతి - నోట్: స్వల్పకాలిక స్మృతిలోని విషయాలు పునఃస్మరణం చేయడం ద్వారా దీర్ఘకాలిక స్మృతిలోకి పంపబడుతాయి. - ఈ స్మృతిని పెంచడానికి 'ఎలాబరేటెడ్ రిహార్సల్' వాడతారు.	నేర్చుకున్న విషయాలు ఎక్కువ కాలం పాటు గుర్తుండే స్మృతిని దీర్ఘకాలిక స్మృతి అంటారు. ఈ స్మృతిలో ఒక వ్యక్తి ఉన్నత విద్యాంశాలను అవగాహన చేసుకోవడం, వాటిని విశ్లేషించడం, వాటి గురించి ఆలోచించి పరిశోధనలు చేయడం జరుగుతుంది. చలన కౌశలాలు అన్నీ దీర్ఘకాలిక స్మృతిలో ఉంటాయి.	బాల్యంలో నేర్చుకున్న ఎక్కాలు, పద్యాలు, గేయాలు, పాటలు, పెద్దవారైన తర్వాత కూడా గుర్తుండటం. మన పేరు, తల్లిదండ్రుల పేర్లు, విద్యార్హత, పుట్టిన తేదీ, కొన్ని ముఖ్యమైన సంఘటనలు జీవితాంతం గుర్తుండటం. ప్రాధాన్యం ఎక్కువగా ఉన్న విషయాలు ఈ స్మృతిలో ఉంటాయి.
4. బట్టీ స్మృతి/ అర్థరహిత స్మృతి - బట్టీ స్మృతికి ప్రాధాన్యం ఇచ్చినవారు- సెయింట్ అగస్టీన్.	విద్యార్థి విషయాన్ని యథాతథంగా అర్థంతో, అవగాహనతో సంబంధం లేకుండా నేర్చుకోవడమే బట్టీ స్మృతి. ఈ స్మృతి చిన్న పిల్లల్లో అల్ప ప్రజ్ఞావంతుల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఈ స్మృతి ద్వారా పరీక్షలో పాసైనప్పటికీ జీవితంలో జ్ఞానాన్ని వినియోగించలేకపోతారు. ఇది స్వల్పకాలిక స్మృతికి దారి తీస్తుంది.	చిన్న పిల్లలు ఎక్కాలు, గుణింతాలు, పద్యాలు, ఇంగ్లిష్, సమ్మరీలు, సూత్రాలు మొదలైనవి వల్లెవేస్తూ కంఠస్థ పెట్టడం. సంస్కృత శ్లోకాలను వల్లించడం.
5. తార్కిక స్మృతి/ అర్థసహిత స్మృతి	ఒక విషయాన్ని పూర్తిగా అవగాహనతో, అర్థంతో, ఎందుకు, ఏమిటి అనే విచక్షణతో ఒక క్రమంలో ఆలోచనలు చేస్తూ నేర్చుకొని స్మృతి పథంలో ఉంచుకోవడమే తార్కిక స్మృతి. ఇది దీర్ఘకాలిక స్మృతికి దారి తీస్తుంది. ఇది వయోజనులకు అధిక ప్రజ్ఞావంతులకు అనువైనది.	విద్యార్థి ఒక పద్యాన్నో, గేయాన్నో, ప్రయోగాన్నో, ఎక్కాన్నో అర్థంతో, ఒక క్రమంతో ఆలోచించి వివేచనాత్మకంగా అర్థాన్ని గ్రహించి నేర్చుకోవడం. సమయం, రేఖాంశాల మధ్య సంబంధాన్ని గ్రహించి ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో సమయాన్ని లెక్కించడాన్ని గుర్తుంచుకోవడం. విద్యార్థి 2కు 2 కలిపితే 2వ ఎక్కం వస్తుందని చెప్పడం.
6. క్రియాత్మక స్మృతి/యత్నపూర్వక స్మృతి	అభ్యసన అంశాలను కృత్యాల ద్వారా, ప్రయోగాల ద్వారా నేర్చుకొని స్మృతి పథంలో ఉంచుకోవడమే క్రియాత్మక స్మృతి. ప్రయత్న పూర్వకంగా విషయాన్ని జ్ఞాపకం చేసుకోవడం క్రియాత్మక స్మృతి. ఇది 'Learning by doing' అనే సూత్రాన్ని పాటిస్తుంది.	ఆర్కిమెడిస్ సూత్రాన్ని ప్రయోగపూర్వకంగా నిర్వహించి గుర్తుంచుకోవడం. త్రిభుజ నిర్మాణాలు, చతుర్భుజ నిర్మాణాలు, ప్రయోగాలు చేసి గుర్తుంచుకోవడం. కథలను, సంఘటనలను, సన్నివేశాలను నాటకీకరణం చేయడం ద్వారా వాటిని నేర్చుకొని జ్ఞప్తికి తెచ్చుకోవడం. పరీక్షల్లో ప్రశ్నలకు సమాధానం ప్రయత్నం చేసి గుర్తు తెచ్చుకోవడం.

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఐటీ బాంబేలో..

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ బాంబే)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 56
- **పోస్టులు:** జూనియర్ ఇంజినీర్, జూనియర్ టీజీటీ, ప్రైమరీ టీచర్, జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 13
- **వెబ్‌సైట్:** https://www.iitb.ac.in

ఐహెచ్‌బీ లిమిటెడ్‌లో..

ఇండియన్ ఆయిల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌ల జాయింట్ వెంచర్ అయిన ఐహెచ్‌బీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 25
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్, సీనియర్ ఇంజినీర్, ఇంజినీర్, ఆఫీసర్ తదితరాలు
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, ఐటీ, హెచ్ఆర్, ఫైనాన్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 5
- **వెబ్‌సైట్:** www.ihbl.in

ఎన్‌టీపీసీలో...

ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 30
- **పోస్టులు:** అసిస్టెంట్ కెమిస్ట్ ట్రెయినీ (ఏసీటీ)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 31
- **వెబ్‌సైట్:** www.ntpc.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్స్, ఆర్.ఆర్.బి : కెమిస్ట్రీ, హిస్టరీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

వ్యవసాయం కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసిన రాజు?

గ్రూప్స్, ఆర్ఆర్‌బీ ప్రత్యేకం
జనరల్ స్టడీస్

1. 1806-1818 మధ్యకాలంలో దేశాన్ని దర్శించకుండా దేశ చరిత్ర మీద ఆరు పుస్తకాలు రాసినవారు ఎవరు?
   1) వీఏ స్మిత్ 2) జేమ్స్ మిల్
   3) మాక్సి ముల్లర్ 4) వోల్టేర్
2. మొదటి మహిళా ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
   1) చాంద్ బీబీ
   2) రజియా సుల్తానా
   3) నూర్జహాన్
   4) ముంతాజ్‌మహల్
3. రజియా సుల్తానా తన భర్తతో యుద్ధంలో మరణించింది. ఆమె భర్త పేరు?
   1) యుకుట్ 2) కబీర్‌ఖాన్
   3) అల్తునియా
   4) పై ఎవరూ కాదు
4. తిరుక్కురళ గ్రంథ రచయిత?
   1) తోల్కపియార 2) తిరువళ్లువార్
   3) అదిగల్ 4) కంబన్
5. ఆత్మ ధైర్యం, ఆత్మ గౌరవం, ఆత్మ త్యాగం పురికొల్పేందుకు కాళి, దుర్గామాతల పేర్లను ఉపయోగించినవారు ఎవరు?
   1) అరవింద్ ఘోష్
   2) లాలా లజపతి రాయ్
   3) బిపిన్ చంద్రపాల్
   4) బాలగంగాధర్ తిలక్
6. వ్యవసాయం కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసిన రాజు?
   1) బాల్బన్ 2) అల్లావుద్దీన్ ఖిల్జీ
   3) మహ్మద్ బిన్ తుగ్లక్
   4) ఫిరోజ్ షా తుగ్లక్
7. ఎవరికాలంలో ఇండియాలో మొదటి రైలు మార్గం, టెలిగ్రాఫ్ లైను ప్రారంభమయ్యాయి?
   1) లార్డ్ మింటో 2) లార్డ్ కర్జన్
   3) లార్డ్ ఆక్లెండ్ 4) లార్డ్ డల్హౌసీ
8. బహమని సామ్రాజ్యం విచ్ఛిన్నమైన తర్వాత ఏర్పడిన వేర్వేరు ముస్లిం రాజ్యాల్లోనిది?
   1) ఆదిల్‌షాహీ రాజ్యం
   2) నిజాంషాహీ రాజ్యం
   3) కుతుబ్‌షాహీ రాజ్యం
   4) పైవన్నీ
9. సింధులోయ నాగరికతకు సంబంధించి ప్రముఖ స్థలం?
   1) గుజరాత్‌లోని లోథాల్
   2) రాజస్థాన్‌లోని కాలీబంగన్
   3) హరియాణాలోని బన్వాలి
   4) పైవన్నీ
10. హరిజన అభ్యుదయ కృషి సందర్భంలో, మహాత్మాగాంధీ హైదరాబాద్‌ను ఎప్పుడు సందర్శించారు?
   1) 1932 2) 1933
   3) 1934 4) 1935
11. రాయలసీమ మహాసభ తొలి సమావేశం 1934లో ఎక్కడ జరిగింది?
   1) అనంతపురం 2) కడప
   3) మద్రాస్ 4) తిరుపతి
12. భారత జాతీయ కాంగ్రెస్ ఏ సంవత్సరంలో రెండుగా చీలింది?
   1) 1907 2) 1908
   3) 1909 4) 1910
13. ఏడో అఖిల భారత కాంగ్రెస్ మహాసభకు నాగపూర్‌లో ఎవరు అధ్యక్షత వహించారు?
   1) బీఎన్ శర్మ
   2) కే వెంకటప్పయ్య
   3) పీ ఆనందాచార్యులు
   4) పీ సీతారామయ్య
14. లక్నోలో జరిగిన 1857 తిరుగుబాటుకు నాయకత్వం వహించింది ఎవరు?
   1) బిర్జిస్ ఖద్ర్
   2) బేగం హజరత్ మహల్
   3) తాంతియా తోపే
   4) రాణి జిండన్
15. గదర్‌పార్టీలో చేరిన ఒకే ఒక తెలుగువాడు?
   1) గోటేటి జానకి రామయ్య
   2) చుక్కపల్లి రామయ్య
   3) దర్శి చెంచయ్య
   4) ఏర్నా సుబ్రమణియం
16. ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పినది ఎవరు?
   1) రామానంద తీర్థ 2) భాగ్యరెడ్డి వర్మ
   3) కేశవరావు కోరాట్కర్
   4) మల్లు స్వరాజ్యం
17. వైదిక కాలంలో ఘోరాపరాధంగా పరిగణించబడినది ఏది?
   1) వ్యక్తిని హత్య చేయడం
   2) ఎద్దును చంపడం
   3) రాజుకు ద్రోహం చేయడం
   4) గర్భస్రావం
18. చైనా యాత్రికుడు ఫాహియాన్ ఎవరి పరిపాలనా కాలంలో భారత్‌ను సందర్శించాడు?
   1) చంద్రగుప్త మౌర్యుడు
   2) సముద్రగుప్తుడు
   3) రెండో చంద్రగుప్తుడు
   4) హర్షవర్ధనుడు
19. మానవులు రాళ్లు, రాగి పరికరాలను ఉపయోగించిన కాలాన్ని ఏమంటారు?
   1) మోనో లిథిక్ యుగం
   2) చాల్కోలిథిక్ యుగం
   3) నియో లిథిక్ యుగం
   4) లోహ యుగం
20. అక్బర్ వివిధ అంశాలపై విలువైన రాత ప్రతులను సేకరించి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడానికి గల కారణం?
   1) ఎక్కువ పుస్తకాలు చదివేవాడు
   2) అక్బర్‌నామా రచించడం కోసం
   3) అతను జ్ఞాన పిపాసి
   4) నూతన మతాన్ని స్థాపించాలనే కోరిక
21. కింది వారిలో ఎవరు శివాజీ, గణపతి పండుగలను జాతీయ పండుగలుగా మార్చారు?
   1) లాలా లజపతి రాయ్
   2) బాలగంగాధర్ తిలక్
   3) వీర్ సావర్కర్
   4) గోపాలకృష్ణ గోఖలే
22. ఇండియాలో బ్రిటిష్ సామ్రాజ్యానికి పునాది వేయడానికి కారకుడు?
   1) వాట్సన్ 2) రాబర్ట్ క్లైవ్
   3) డూప్లెక్స్
   4) వారన్ హేస్టింగ్స్
23. సుధర్మ బ్రహ్మ సమాజ్ స్థాపకుడు?
   1) రామ్ మోహన్ రాయ్
   2) తులసీరామ్
   3) ఆనంద మోహన్ బోస్
   4) ఆత్మారాం పాండురంగ
24. తుగ్లక్ రాజవంశ స్థాపకుడు?
   1) అబు బాకర్ షా
   2) ఫిరోజ్ షా తుగ్లక్
   3) మహ్మద్ బిన్ తుగ్లక్
   4) ఘియాసుద్దీన్ తుగ్లక్
25. ప్రపంచంలో అతి ప్రాచీన మత గ్రంథం?
   1) రుగ్వేదం
   2) సామవేదం
   3) మనుస్మృతి
   4) మహాభారతం
26. మొదటి ఆంగ్లో-మైసూర్ యుద్ధం ఎప్పుడు జరిగింది?
   1) 1767 2) 1778
   3) 1768 4) 1769
27. సంగమ సాహిత్యం ఏ రాజులు, రాజవంశాలను వర్ణించింది?
   1) తూర్పు ఇండియా
   2) ఉత్తర ఇండియా
   3) పశ్చిమ ఇండియా
   4) దక్షిణ ఇండియా
28. 1955, 1956, 1957, 1958 సంవత్సరాల్లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు అధ్యక్షత వహించింది ఎవరు?
   1) యూఎన్ డేబర్
   2) కే కామరాజ్
   3) ఎస్ నిజలింగప్ప
   4) ఇందిరాగాంధీ
29. 'ఎ హిస్టరీ ఆఫ్ ఏన్షియంట్ ఇండియా, ఎ హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియా' పుస్తకాల రచయిత ఎవరు?
   1) ఆర్‌కే ముఖర్జీ 2) జేమ్స్ మిల్
   3) ఏఎస్ ఆల్టేకర్
   4) కేఏ నీలకంఠ శాస్త్రి
30. విక్టోరియా రాణి ఇండియా పాలన ప్రత్యక్షంగా రాణి పాలన కిందకు వస్తుందని ఎప్పుడు ప్రకటించింది?
   1) 1-11-1858 2) 1-11-1857
   3) 1-11-1859 4) 1-11-1856
31. ఔరంగజేబు ఆదరించిన కళ?
   1) చిత్రలేఖనం 2) సంగీతం
   3) అందమైన చేతిరాత 4) శిల్పం
32. సింధులోయ నాగరికత ఏ కాలానికి చెందినది?
   1) పాత రాతియుగం
   2) మధ్య శిలాయుగం
   3) కంచు యుగం
   4) ఐరన్ యుగం
33. రెండో ప్రపంచ యుద్ధం ఆరంభం నాటికి దేశంలో వైస్రాయ్ ఎవరు?
   1) లార్డ్ లిన్ లిత్‌గో
   2) లార్డ్ ఇర్విన్
   3) లార్డ్ వెల్లింగ్టన్
   4) లార్డ్ మౌంట్‌బాటన్
34. సామాన్య ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషించడానికి నిరాకరించిన సుల్తాన్?
   1) ఇల్‌టుట్ మిష్ 2) బాల్బన్
   3) అల్లావుద్దిన్ ఖిల్జీ
   4) మహ్మద్ బిన్ తుగ్లక్

జవాబులు

1. 1	2. 2	3. 3	4. 2
5. 1	6. 3	7. 4	8. 4
9. 4	10. 3	11. 3	12. 1
13. 3	14. 2	15. 3	16. 2
17. 2	18. 3	19. 2	20. 4
21. 2	22. 2	23. 1	24. 4
25. 1	26. 4	27. 4	28. 1
29. 4	30. 1	31. 3	32. 3
33. 1	34. 2		

1. ఒక సమయంలో భూకంపాలను పొందిన ప్రదేశాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
   1. హోమ్‌స్కీల్ రేఖలు
   2. ఐసోథర్మల్ రేఖలు
   3. ఐసోసిస్మల్ రేఖలు
   4. ఐసోబార్ రేఖలు
2. అగాధ భూకంపాలు ఏర్పడే భూకంప నాభి లోతు?
   1. 300 కి.మీ - 700 కి.మీ
   2. 20 కి.మీ - 50 కి.మీ
   3. 50. కి.మీ - 100 కి.మీ
   4. 150 కి.మీ - 250 కి.మీ
3. భూమి అంతర్భాగం గురించి తెలుసుకోవడానికి భూకంప తరంగాలను మొదటి సారి అధ్యయనం చేసిన వ్యక్తి?
   1. ఇవనో విచ్ 2. మెహరో విచ్
   3. జోకొ విచ్ 4. గోరో విచ్
4. ద్రవ పదార్థాల గుండా ప్రయాణించలేని భూకంప తరంగాలు?
   1. పి-తరంగాలు 2. ఎల్-తరంగాలు
   3. ఎస్-తరంగాలు 4. ఎమ్- తరంగాలు
5. భూకంప తరంగాల్లో ఉపరితల తరంగాలు అని వ్యవహరించబడేవి?
   1. పి-తరంగాలు 2. ఎల్-తరంగాలు
   3. ఎస్-తరంగాలు 4. ఎమ్-తరంగాలు
6. నిషా తుఫాన్ ఎప్పుడు సంభవించింది?
   1. 2009 2. 2006
   3. 2008 4. 2007
7. భూకంప జన్మస్థానాన్ని ఏమంటారు?
   1. భూకంప నాభి 2. హైపోసెంటర్
   3. 1, 2 4. ఏదీకాదు
8. 1995-2004 మధ్యకాలంలో సంభవించిన అతి ఎక్కువ విపత్తులను ఏ ప్రకృతి వైపరీత్యాలు కలిగించాయి?
   1.అగ్నిపర్వతాలు, సునామీలు
   2. కరువులు
   3. అంటు వ్యాధులు
   4. వరదలు
9. భూకంప శక్తి విలువను కొలిచే కొలమానం?
   1. మెర్కేలి స్కేల్ 2. రిక్టర్ స్కేల్
   3. మార్పు చేసిన స్కేల్
   4. 1, 2, 3
10. భూకంప తీవ్రతను కొలిచే కొలమానం ?
   1. మెర్కేలి స్కేల్
   2. మార్పు చేసిన మెర్కేలి స్కేల్
   3. 1, 2
   4. రిక్టర్ స్కేల్
11. ఎల్-తరంగాలను మొదట వర్ణించింది?
   1. లార్డ్ మేయో
   2. లార్డ్ పెథిక్ లారెన్స్
   3. లార్డ్ ర్యాలీ
   4. లార్డ్ రిప్పన్
12. భూకంపాలు అధిక నష్టాన్ని కలుగజేసే సమయం ?
   1. రాత్రి 2. ఉదయం
   3. మధ్యాహ్నం 4. పైవన్నీ
13. భూకంప ప్రభావిత ప్రదేశాల మ్యాప్‌ను తయారు చేసే సంస్థ?
   1. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
   2. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
   3. మెటీరియోరాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
   4. జాగ్రఫికల్ సర్వే ఆఫ్ ఇండియా
14. హిమాలయ ప్రాంతాల్లో సంభవించే భూకంపాలను అధ్యయనం చేసే సంస్థ?
   1. బెనారస్ యూనివర్సిటీ
   2. పంజాబ్ యూనివర్సిటీ
   3. రూర్కీ యూనివర్సిటీ
   4. చెన్నై యూనివర్సిటీ
15. భూకంపాలు సంభవించవని భావించగా 2012, మార్చి 26న భూకంపం సంభవించిన ఖండం ఏది?
   1. ఆసియా 2. ఐరోపా
   3. ఆస్ట్రేలియా 4. ఉత్తర అమెరికా
16. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ దేశాన్ని ఎన్ని భూకంప జోన్లుగా విభజించింది?
   1. 4 2. 5
   3. 4 4. 7

జవాబులు

1.1	2.1	3.2	4.3
5.2	6.3	7.3	8.4
9.2	10.3	11.3	12.1
13.1	14.3	15.3	16.1

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో..